
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | గురువారం 29 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-



## రాయలసీమ అభివృద్ధికే బ్లూ ప్రింట్

అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పారు
మహానాడులో సీఎం చంద్రబాబు

- అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహించాం
- మనం కలిసికట్టుగా ఉంటే వైకాపా అడ్రస్ గల్లంతు
- పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం నా జీవిత ఆశయం
- సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ.
- తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు

2

## ‘టీడీపీ మహానాడు అట్టర్ ఫ్లాప్’

- వైఎస్ జగన్‌ను విమర్శించడానికే మహానాడు పరిమితం
- ఏడాది పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేకపోయారు
- రాయలసీమ గురించి మాట్లాడే అర్హతే చంద్రబాబుకు లేదు
- రాయలసీమ ప్రాజెక్ట్‌లకు చంద్రబాబు హయాంలో గ్రహణం
- వైఎస్ఆర్, వైఎస్ జగన్ పాలనలోనే ప్రాజెక్ట్‌లకు మోక్షం
- ఎన్నికల హామీలను అమలు చేయలేని అసమర్థ పాలన చంద్రబాబుది
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి



తాడేపల్లి

కడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానా డు అట్టర్ ఫ్లాప్‌గా మిగిలిపోయిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ చీఫ్‌విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్‌ను విమర్శించడానికే మహానాడు పరిమితమైందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలకు ఏం మంచి చేశారో చెప్పుకోలేని అసమర్థ ముఖ్యమంత్రి చంద్రబాబు అని ధ్వజమెత్తారు. అన్ని విధాలుగా దగా చేసిన చంద్రబాబుకు సీమ పేరు చెప్పే అర్హతే లేదని ధ్వజమెత్తారు. మహానాడు పేరుతో కోట్ల రూపాయల చందాలను మాత్రం దండుకున్నారని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే... కడప నగరంలో తెలుగుదేశం అట్టహాసంగా నిర్వహించిన మహానాడు తమను తాము పొగుడుకునేందుకు, వైయస్ఆర్సీపీ పాలనను విమర్శిం చేందుకే అన్నట్లుగా నిర్వహించారు. ఏడాది కాలంలో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో -

మిగతా3లో

## పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోంది

- దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నా
- 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం
- 94 శాతం స్ట్రైక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం
- ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ.
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్



కడప

దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. “తిరుమల తొలి గడప.. దేవుని కడప. దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న -

మిగతా3లో

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

- జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ
- కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి: డీలర్లకు మంత్రి నాదెండ్ల సూచన
- ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టాలని రేషన్ డీలర్లకు పిలుపు
- దివ్యాంగులు, వృద్ధులకు వారి ఇంటివద్దే రేషన్ అందజేత



## ఏపీ మద్యం కేసులో నలుగురు నిందితులకు కస్టడీ

## పంటలకు కనీసం మద్దతు ధర కల్పించండి

- పంటల కనీస మద్దతు ధరలను కేంద్రం పునఃసమీక్షించాలి
- పెట్టుబడికి అనుగుణంగా మద్దతు ధరలను పెంచాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్

అంకుశం ప్రతినిధి విజయవాడ మే 29

కేంద్రం పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధరలపై పునఃసమీక్ష జరపాలని, పంట పెట్టుబడి ఖర్చును పరిగణనలోకి తీసుకుని మద్దతు ధరలు పెంచాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండు చేశారు. ఈ మేరకు కె.రామకృష్ణ నేడొక ప్రకటన విడుదల చేశారు. 2025-26 ఖరీఫ్ సీజన్కు సంబంధించి వరితోసహా 14 పంటలకు కేంద్రం మద్దతు ధరలను ప్రకటించింది. అత్యధిక విస్తీర్ణంలో పండించే ధాన్యానికి కంటితుడుపు చర్యగా క్వింటాకు రూ.69లు మాత్రమే పెంచింది. మొక్కజొన్నకు రూ.175, కందులు రూ.450, మినుములు రూ.400, పెసలు రూ.86, వేరుశనగ రూ.480, పొద్దుతిరుగుడు రూ.441, పత్తి రూ.589 చొప్పున -

మిగతా2లో



# కడప.. టీడీపీ అడ్డా







**కడప:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయిందని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. మహానాడు బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ... కడప..తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహించామన్నారు. " అన్ని దారులు కడపవైపే ఉన్నాయి.. పార్టీ శ్రేణులతో కడప దిగ్బంధమైంది. కడప గడపలో మార్పు కనిపిస్తోంది. అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే కూటమి 7 గెలిచింది. 2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పదికి పది స్థానాలు గెలవాలి. తెదేపా కార్యకర్తలే నా బలం, బలగం. మొన్నటి విజయం వెనుక కార్యకర్తల పోరాటం, త్యాగం, కష్టం ఉంది. గత పాలనలో హింసా రాజకీయాలు, కేసులు, అణచివేతలు రాజ్యమేలాయి. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిస్తామని తెదేపా, జనసేన, భాజపా కూటమి ఏర్పాటు చేసి ప్రజలముందుకొచ్చాం. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అదిరిపోయే విజయం సాధించాం. విధ్వంస రాష్ట్రం పునర్నిర్మాణానికి పనిచేస్తున్నాం. వైనాట్ గొడ్డలిపోట్లు అనేవి మన విధానం కాదు. ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం. కష్టాలు చూసి బెదిరిపోలేదు.. సవాళ్లు చూసి పారిపోలేదు. క్లైమోర్ మైన్లకే భయపడలేదు.. సమస్యలకు భయపడతానా. ఇటుక, ఇటుక పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం నా జీవిత ఆశయం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నా కష్టం నాకోసం కాదు.. నన్ను నమ్మిన జనం కోసం. మనం కలిసికట్టుగా ఉంటే.. వైకాపా అడ్రస్సే ఉండదు" అని చంద్రబాబు అన్నారు.

**రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం**

"ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. జూన్ 12 నాటికి 500 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి. వాట్సప్‌లో హాయ్ అని పెడితే పనులు జరుగుతాయి. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. దేశానికి ఉగ్రవాదుల వల్ల చాలా నష్టం. రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదుల వల్ల కూడా అంతే నష్టం. ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోచేశారు. డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజని హెచ్చరిస్తున్నా. ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ గడియలు. గత పాలనలో భూతానికి పరిశ్రమలు వెనకడుగు వేశాయి. భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తున్నామని హామీ ఇచ్చా. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది. రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం. రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ ఉంది. ఆరు నెలల్లో కడప హజ్‌హౌస్ పూర్తి చేస్తాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుంది. జూన్ 12లోగా కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తాం" అని సీఎం ప్రకటించారు.

# 'టీడీపీ మహానాడు అట్టర్ ఫ్లాప్'

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తమవుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు మహానాడు సాక్షిగా తంటాలు పడ్డారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు, పార్టీకి పెద్ద ఎత్తున ప్రచారం తీసుకురావడానికి కడపలో మహానాడు పేరుతో వందల కోట్ల రూపాయల సొమ్మును వెదజల్లారు. మహానాడులో గొప్ప రుచులతో కూడిన ఆహారాన్ని పెడుతున్నామంటూ ప్రచారం చేసుకున్నారు. కానీ మహానాడులో ప్రజలకు కోసం ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేయబోతున్నారో చర్చ లేకుండ మూడు రోజులు గడిపేశారు. కేవలం వైఎస్ జగన్ గారిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు.

**ప్రజలను నమ్మించి మోసం చేశారు**

మహానాడులో మాట్లాడిన నేతలంతా వైఎస్ జగన్‌ను విమర్శించడమే లక్ష్యంగా చేసుకుని ప్రసంగాలు చేశారు. మహానాడులో పలువురు నాయకులు మాట్లాడిన భాష చూస్తే కనీసం వారికి ఇంగితజ్ఞానం కూడా లేదని అర్థమవుతోంది. వైఎస్ జగన్‌ను తిట్టడమే ఎజెండాగా పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం మహిళలను నమ్మించి మోసం చేసింది. అమ్మ ఒడి, ఫీజురీయింబర్స్‌మెంట్, ఉచిత బస్సు, గ్యాస్ సిలెండర్, చేయూత, ఆసరా, డ్వాక్రా మహిళలకు సున్నావడ్డీ రుణాలు ఇలా ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేకపోయారు.

మరోవైపు ఏడాది కాలంలోనే ఏకంగా రూ.1.49 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చి రికార్డు సృష్టించారు. ఈ సొమ్మంతా దేనికి ఖర్చు చేశారో చెప్పే పరిస్థితి లేదు. వైఎస్ జగన్ గారి ఏడాది పాలనలో ఆఖరి మూడు నెలలు కరోనా ఉంది. అంతకు ముందు రెండు నెలల పాటు కూడా దాని ప్రభావం ఉంది. మిగిలిన ఏడు నెలల్లో జగన్ గారు ప్రజలకు ఎంతో మేలు చేశారు. మహిళలకు డ్వాక్రారుణమాఫీ, పెన్షన్లు పెంచారు, చేయూత, అమ్మ ఒడి ఇలా అనేక పథకాలను అమలులోకి తీసుకువచ్చారు. వైఎస్ జగన్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ప్రజలు గుర్తుంచుకోదగ్గ పాలనను అందించారు. కానీ కూటమి ఏడాది పాలనలో ఏం చేశారని వారిని గుర్తు చేసుకోవాలో అర్థం కావడం లేదని ప్రజలు అంటున్నారు.

**వైఎస్ జగన్ పాలనను స్ఫూర్తిగా తీసుకోవాలి**

వైఎస్ జగన్ ప్రభుత్వంలో తొలి ఏడాదిలోనే లక్షా నలభై వేల ప్రభుత్వ ఉద్యోగాలు, వాలంటీర్ల వ్యవస్థ తెచ్చారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్ళను అభివృద్ధి చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నాడు-నేడు నిలిచిపోయింది. ఇంగ్లీష్ మీడియం లేకుండా చేశారు. విద్యాదీవెన, వసతి దీవెనలు బకాయిలు పెట్టారు. ఏడాది పూర్తియినా డీఎస్సీనీ పూర్తి చేయలేకపోయారు. ఇచ్చిన ఏ హామీలను కూడా అమలు చేయలేకపోయారు. నిరుద్యోగులకు ఇస్తామన్న భృతి ఏమయ్యింది? ప్రతిసారీ రాయలసీమ డిక్లరేషన్ అంటూ మాట్లాడుతున్నారే తప్ప, ఈ ప్రాంతానికి ఏం చేశారో చంద్రబాబు చెప్పాలి. గాలేరీ-నగరీ, హంద్రీనీవాకు చంద్రబాబు ఏం చేశారు? ఆనాడు ఎన్టీఆర్ పునాది వేస్తే, చంద్రబాబు హయాంలో కేవలం అయిదు టీఎంసీలకే వాటిని పరిమితం చేశారు. రాయలసీమలో పోతిరెడ్డిపాడు, కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీలు వైయస్‌ఆర్, వైఎస్ జగన్ హయాంలోనే వచ్చాయి. కర్నూలు రాజధానిని వదులుకున్నందుకు ఈ ప్రాంతానికి హైకోర్ట్ వస్తుందని భావిస్తే, దానికి కూడా ఆటంకాలు కల్పించారు. సత్యవేడు, శ్రీసిటీ, కొప్పర్తి పారిశ్రామికవాడలను తీసుకువచ్చింది ఎవరో ప్రజలకు తెలుసు.

**రాయలసీమకు ద్రోహం చేసింది చంద్రబాబే**

తాజాగా బనకచర్ల అంటూ చంద్రబాబు కొత్త పాటపాడుతున్నారు. చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలి. అలాగే గాలేరు-నగరి నుంచి హంద్రీనీవాకు అనుసంధానం చేసే కాలువ పనులను పూర్తి చేయాలి. పోతిరెడ్డిపాడు వంటి ప్రాజెక్ట్ లేకపోతే రాయలసీమ పరిస్తితి ఏమిటని ఆలోచిస్తేనే భయం వేస్తోంది. పోలవరం-బనకచర్ల అంటూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. గండికోట ప్రాజెక్ట్‌లో కనీసం 13 క్యూసెక్కుల నీటిని నిల్వ చేయలేకపోయారు. వైఎస్సార్ దానిని నిర్మిస్తే, చంద్రబాబు నిర్వీర్యం చేశారు. అదే గండికోట రిజర్వాయర్‌లో వైఎస్ జగన్ ముందుచూపుతో తీసుకున్న చర్యల కారణంగా 27 టీఎంసీలను నిలబెట్టారు. సీమలోని అనేక ప్రాజెక్ట్‌ల్లో నీటి నిల్వలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఎప్పటి నుంచో నంద్యాల, తిరుపతి జిల్లా కావాలని ప్రజలు పోరాటాలు చేస్తే, వైఎస్ జగన్ ఎటువంటి పోరాటాలు లేకుండానే కొత్తగా సీమకు నాలుగు కొత్త జిల్లాలను తీసుకువచ్చారు. ఉత్తరాంధ్రలో కిడ్నీ బాధితులను ఆదుకునేందుకు రీసెర్చ్ సెంటర్, శుద్ధి చేసిన జలాలను తీసుకువచ్చారు. కొత్తగా పదిహేడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. చంద్రబాబు హయాంలో ఒక్క కొత్త మెడికల్ కాలేజీ అయినా తీసుకువచ్చారా? చంద్రబాబు హయాంలోనే సీమలో ఫ్యాక్షన్ సంస్కృతి పెరిగింది. వైయస్‌ఆర్ హయాంలో ఫ్యాక్షన్ తో సంబంధం లేని వ్యక్తులను ఎంపిక చేసుకుని సీట్లు ఇచ్చారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేశారు. నేడు వివిధ ప్రాంతాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే దానికి కారణం ఫీజురీయింబర్స్‌మెంట్. వైయస్‌ఆర్ పేరు చెబితే 108, 104 ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ ఇలా అనేక పథకాలు గుర్తుకు వస్తాయి. కానీ చంద్రబాబు మాత్రం ప్రజలకు ఏం చేయకుండానే, తనకున్న ఎల్లో మీడియా బలంతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. ఇటువంటి జిమ్మిక్కులు చేయడం తెలియని వైఎస్ జగన్ మాత్రం ప్రజలకు చేసిన మంచిని మాత్రమే నమ్ముకున్నారు. అందుకే ఆయన ఎక్కడకు వెళ్ళినా ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

**రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు**

పులివెందుల ప్రభుత్వ మెడికల్ కాలేజీని తీసుకువచ్చి, సీట్లను భర్తీ చేసుకునే సమయంలో మాకు అక్కరలేదని చంద్రబాబు మోకాలడ్డారు. పులివెందులకు చెందిన నాయకులు ఇటువంటి దుర్మార్గాలపై ఆలోచన చేయాలి. చంద్రబాబు తన సొంత పుస్తకంలో ప్రాజెక్టుల నిర్మాణం దండుగ అని రాసుకున్నారు. అటువంటి చంద్రబాబు పోలవరంను నిర్మిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. పోలవరంను కేంద్రమే నిర్మిస్తానంటే, కమీషన్ల కోసం తానే చేపడతానంటూ, పోలవరంను నాశనం చేశారు. పోలవరంతో పాటు అనేక ప్రాజెక్ట్‌లను చంద్రబాబు నిర్వీర్యం చేశారు. చంద్రబాబు ఏడాది పాలనలో రాజకీయకక్షలను పెంచిపోషించారు. పల్నాడులో పట్టపగలు హత్యలు, తెనాలిలో దళిత, మైనార్టీ యువకులపై పోలీసుల దాష్టీకం ఇవ్వనీ ప్రజాస్వామిక స్ఫూర్తితోనే చేస్తున్నారా? కేవలం తెలుగుదేశం వారికే పథకాలు అందించాలి, పని చేయాలంటూ ఒక సీఎంగా ఉండి ఎలా పిలుపునిచ్చారు? దీనినే పరిపాలన అంటారా? గతంలో రూ.2.70 లక్షల కోట్లు డీబీటీ ద్వారా ప్రజలకు పథకాల సొమ్మును చేరువ చేశాం. దానిలో తెలుగుదేశం పార్టీకి చెందిన వారు కూడా ఉన్నారు. కానీ చంద్రబాబు తన పాలనలోవైఎస్సార్‌సీపీ వారికి ఎటువంటి పథకాలు అందకూడదని మాట్లాడటంను ఎలా చూడాలి. నరేంద్రమోదీ గురించి గత అయిదేళ్ళ కిందట ఎంత దారుణంగా మాట్లాడాడో చంద్రబాబు మరిచిపోయారు. ఈరోజు మహానాడులో ఎన్టీఆర్ పేరును జపిస్తున్న చంద్రబాబు అధికారం కోసం ఆయన జీవించి ఉన్నప్పుడు ఎలా వ్యవహరించారో ప్రజలు మరిచిపోలేదు. బ్రాహ్మిణీ స్టీల్‌ను నిర్మించాలని వైయస్‌ఆర్ అనుకుంటే, చంద్రబాబు దానిని దారుణంగా అడ్డుకున్నారు. అలాంటి చంద్రబాబు రాయలసీమ గురించి మాట్లాడుతున్నారు.

**గొప్పలు చెప్పుకోవడంలో ఘనుడు చంద్రబాబు**

హైదరాబాద్‌ను తానే నిర్మించానంటూ చంద్రబాబు నిస్సిగ్గుగా గొప్పలు చెప్పుకుంటారు. ఏడాది పాలనలో చంద్రబాబు ఘోరంగా విఫలమయ్యారు. శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. హత్యారాజకీయాలు పెరిగిపోయాయి. మహానాడు మొదలయ్యే రోజున వైఎస్సార్‌జిల్లా పేరును మార్పిస్తూ జీఓ తెప్పించుకున్నారు. మీలాగా మేం ఏనాడు ఆలోచించలేదు. ఎన్టీఆర్ పేరుతో జిల్లాను ఏర్పాటు చేశాం. హెల్త్ యూనివర్సిటీకి స్వతాహాగా ఒక డాక్టర్, సీఎంగా వైద్య, ఆరోగ్యరంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన వైఎస్సార్ పేరు పెడితే సహించలేకపోయారు. ఈ రోజు కడపలో వైఎస్సార్ విగ్రహాలను అవమానించారు. చంద్రబాబు రాజధాని నిర్మాణం పేరుతో మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల ముసుగులో కమీషన్లు దండుకుంటున్నారు. రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రజాధనం దుర్వినియోగం కాకూడదని వైఎస్ జగన్ భావిస్తే, దానిని కూడా తొలగించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చినట్లయితేనే ప్రజలు మిమ్మల్ని నమ్ముతారు. మహానాడు పేరుతో కోట్ల రూపాయలు చందాలు వసూలు చేసుకోవడం, ప్రభుత్వ అధికారులను మహానాడు సేవలో పనిచేయించుకున్నారు. వైఎస్ జగన్ ఒక్క సమావేశం పెడితే, మహానాడుకు మించి జనం స్వచ్ఛందంగా వస్తారు' అని గడికోట స్పష్టం చేశారు.

## గ్రేడ్ 2 మున్సిపాలిటీలుగా గిద్దలూరు, ఎర్రగుంట్ల

అమరావతి: రాష్ట్రంలో పలు నగర పంచాయతీలు, మున్సిపాలిటీల స్థాయిని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగర పంచాయతీలుగా ఉన్న గిద్దలూరు, ఎర్రగుంట్లను గ్రేడ్ 2 మున్సిపాలిటీలుగా.. నరసరావుపేట, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలను గ్రేడ్ 1 మున్సిపాలిటీలుగా స్థాయి పెంచుతూ ఆదేశాలు జారీ అయ్యాయి. తక్షణమే ఈ మార్పులు అమల్లోకి వస్తాయని పేర్కొంటూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ నోటిఫికేషన్లను జారీ చేశారు.

## పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోంది

-మొదటిపేజీ తరువాయి

పుణ్యభూమి. పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది. మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోంది. 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం.94 శాతం స్ట్రైక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు, పార్టీ లేకుండా చేస్తామన్నారు.. కానీ వారే అడ్రస్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేశారు.. ప్రజలు ఇప్పుడు ఫుట్‌బాల్ ఆడుకునే పరిస్థితి. ఏ తప్పు చేయని మన అధినేత చంద్రబాబును జైల్లో పెడితే.. ప్రజలు జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి లాక్ చేశారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు.. ట్రెండ్ సెట్ చేస్తారు. అది సినిమా స్క్రీన్ అయినా..పొలిటికల్ స్క్రీన్ అయినా.. ఆయన ఒక లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు..ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, కృష్ణుడు, అర్జునుడు, భీముడు, కర్ణుడు"

**సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం**

" సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం. అభివృద్ధి వికేంద్రీకరణ అనేది మన అజెండా. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చింది. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా..పక్క రాష్ట్రానికి పంపారు. ప్రమాదకర మద్యంతో 30వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. గత ప్రభుత్వం మద్యం ద్వారా రూ.వేల కోట్లు లూటీ చేసింది. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కూటమి ఏర్పడింది. ప్రజలు కూటమిని ఆశీర్వదిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం" అని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని తిరిగి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. జూన్ 1న పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సన్నాహాలను పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడలో పర్యటించారు. మధురానగర్‌లోని 218వ నంబర్ రేషన్ దుకాణంలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల సేవా శిబిరాన్ని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. "గతంలో రేషన్ డీలర్లు కార్డుదారుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో, మనసుపెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలు అందించాలి," అని మంత్రి సూచించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐదో తేదీలోపే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దకే సరుకులు చేరేలా డీలర్లు చొరవ చూపాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ సాంకేతిక సమస్యలు తలెత్తినా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ ఆగకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రేషన్ డీలర్లు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రేషన్ దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సరైన తూకంతో సరుకులు పంపిణీ చేయాలని, ధరలు, స్టాక్ వివరాల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల మరమ్మతుల కోసం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని, సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు, పౌరసరఫరాల శాఖ డీటీలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు కనీసం మద్దతు ధర కల్పించండి

-మొదటిపేజీ తరువాయి

మద్దతు ధరలు పెంచింది. పెట్టుబడి ఖర్చులతో పోల్చుకుంటే ఈ కనీన మద్దతు ధరలు నామమాత్రమే. ఈ మద్దతు ధరల ప్రకటన బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వం మరోమారు రైతులకు అన్యాయం చేసినట్లు గోచరిస్తున్నది. ముఖ్యంగా ధాన్యం రైతులపట్ల కేంద్రం మరింత చిన్నచూపు ప్రదర్శిస్తోంది.

గత ఏడాది వరి ఒక ఎకరా సాగు ఖర్చు దాదాపు రూ.30 వేల వరకుకాగా, ఈ ఏడు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, నూర్పిళ్లు, కూలీల వేతనాలు తదితరాలు పెరిగి ఎకరాకు రూ.40 వేలకుపైగా ఖర్చవ్వనుంది. ప్రధాన పంటలకు గత ఏడాదికంటే పంట ఉత్పత్తి ఖర్చులు 15% పెరిగాయి. గత సంవత్సరం ధాన్యానికి రూ.117లు పెంచగా, ఈ ఏడాది కేవలం రూ.69 మాత్రమే పెంచి కేంద్రం చేతులు దులుపుకుంది. ఇది రైతుల నెత్తిన గుదిబండ మోపడమే. పెరిగిన ఖర్చుల మేరకు కూడా మద్దతు ధరలు పెంచే పరిస్థితి లేకపోవడం విచారకరం.

కేంద్ర మంత్రివర్గ సమావేశం తదుపరి కేంద్రమంత్రి ప్రెస్ మీట్ లో డాక్టర్ స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేస్తున్నట్లుగా, పంట ఉత్పత్తి ఖర్చుకు 50% కలిపి ఇస్తున్నట్లుగా అబద్ధపు ప్రకటనలు చేయడం రైతాంగాన్ని మోసగించడమే. పంట పెట్టుబడి విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో అరకొరగా మద్దతు ధర ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తక్షణమే కనీన మద్దతు ధరలపై పునఃసమీక్ష చేయాలని, రైతుల పంటల పెట్టుబడి ఖర్చును పరిగణనలోకి తీసుకుని మద్దతు ధరలను పెంచాలని డిమాండ్ చేస్తున్నాం.

## ఏపీ మద్యం కేసులో నలుగురు నిందితులకు కస్టడీ

విజయవాడ: మద్యం కేసులో నిందితుల కస్టడీ పిటిషన్‌లపై విజయవాడ ఏసీబీ కోర్టు తీర్పు వెలువరించింది. నిందితులను రెండ్రోజుల పాటు కస్టడీకి అనుమతిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. నిందితులు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్ప బాలాజీ, రాజ్ కెసిరెడ్డిలను కస్టడీకి ఇస్తూ తీర్పు వెల్లడించింది. నిందితులను సిట్ అధికారులు రేపు, ఎల్లుండి విచారించనున్నారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విచారించేందుకు కోర్టు అనుమతిచ్చింది. న్యాయవాది సమక్షంలో విచారణ జరపాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## లోకేష్ టీమ్‌లో అంతా యువతరమే

**కడప :** నారా లోకేష్ కు పార్టీ పగ్గాలు అప్పగించాల్సిన సమయం ఇది అని సన్నిహితులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నారా లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ టీం లో ఎవరు అనేది ఇప్పుడు ప్రశ్న. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన బృందాన్ని లోకేష్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలుగుదేశం పార్టీలో లోకేష్ కు ప్రమోషన్ ఖాయమా? వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారా? టిడిపిలో సీనియర్లంతా ఇప్పుడు ముక్తకంఠంతో కోరుకుంటున్నది అదే. మహానాడు వేదికగా ప్రసంగిస్తున్న నేతలంతా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదే మంచి సమయం అని చంద్రబాబుకు సూచిస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి నాయకత్వ పరంగా ఎటువంటి లోటు లేదు. అపర చాణిక్యుడిగా పేరొందిన చంద్రబాబు ఉన్నారు. కానీ చంద్రబాబు వయసు 75 సంవత్సరాలు దృష్ట్యా.. నారా లోకేష్ కు పార్టీ పగ్గాలు అప్పగించాల్సిన సమయం ఇది అని సన్నిహితులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నారా లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ టీం లో ఎవరు అనేది ఇప్పుడు ప్రశ్న. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన బృందాన్ని లోకేష్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది.వాస్తవానికి టిడిపి ఆవిర్భావ సమయంలో పార్టీలో చంద్రబాబు లేరు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రబాబు టిడిపి అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. అక్కడకు కొద్ది రోజులకే తెలుగుదేశం పార్టీలో చేరారు. 1985 మధ్యంతర ఎన్నికల్లో టిడిపి తరఫున చంద్రబాబు పోటీ చేయలేదు. కానీ పార్టీలో చేరిన నాటి నుంచి తనదైన ముద్ర వేసుకున్నారు. పార్టీ వ్యవహారాలను చూసుకున్నారు. అదే చంద్రబాబు రాజకీయానికి ప్లస్ గా మారింది. చంద్రబాబు టీం లోకి పూసపాటి అశోక్ గజపతిరాజు, అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు, కింజరాపు ఎర్రం నాయుడు, యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నిమ్మకాయల చినరాజప్ప.. ఇలాంటి నేతలంతా చంద్రబాబు సన్నిహితులుగా ముద్రపడ్డారు. చంద్రబాబుతో పార్టీ వీరు రాజకీయంగా ఎదిగారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ప్రతిసారి వీరికి ప్రాధాన్యత దక్కుతూనే ఉంది. మీరు కూడా చంద్రబాబు నాయకత్వాన్ని మరింత పెంచుకునేలా చేశారు.అయితే ఇప్పుడు లోకేష్ అటువంటి టీం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది

# అనంత నుంచి భారీ కాన్వాయితో బయలుదేరిన ఎమ్మెల్యే దగ్గుపాటి




బస్సు నడుపుతూ మహానాడుకు పయనం

**అంకుశం న్యూస్ అనంతపురం మే 30:** కడప వేదికగా నేడు జరగుతున్న బహిరంగ సభలో.. ఒక మహా ప్రభంజనం కనిపించిందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మహానాడు చివరి రోజు బహిరంగసభకు అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి ఆయన భారీ కాన్వాయ్ తో వెళ్లారు. నగరంలోని శివకోటి ఆలయం వద్ద వందలాది బస్సులు, ఇతర వాహనాల్లో కార్యకర్తలు మహానాడుకు పయనమయ్యారు. ఈ కాన్వాయిని ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన కార్యకర్తలు ప్రయాణిస్తున్న బస్సుకు రథసారథిగా మారారు. బస్సు నడుపుతూ మహానాడుకు ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి మహానాడు కార్యక్రమం భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సారథ్యంలో ఈ మహానాడు జరుగుతోందన్నారు. కోటి సభ్యత్వాలతో పార్టీ ఎంత బలంగా ఉందో ఆయన దేశంలో అందరికీ చాటి చెప్పారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కూడా 45 రోజుల్లో 75 వేల పైచిలుకు సభ్యత్వాలతో రికార్డు సృష్టించామన్నారు. కడపలో 5లక్షల మందికి తగ్గకుండా ఈరోజు బహిరంగ సభ హాజరయ్యారన్నారు. మార్గమధ్యలో కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన సౌకర్యం, ఇతర వాటిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. కచ్చితంగా ఈ మహానాడుతో వైసిపి పునాదులు కూడా కదులుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు.

# ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి





- : నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ

అనంత నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి

**అంకుశం న్యూస్ అనంతపురం, మే 29 :**అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం ముందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డ్వామా పిడి సలీం భాష, డి.ఎం.హెచ్.ఓ డా.ఈబి.దేవి, నగరపాలక సంస్థ ఎస్ఈ చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, యోగా గురువులు కృష్ణవేణి, దివాకర్, గురు రాజా, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర, ఆయా శాఖల అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ శరీరాన్ని ఫిట్నెస్ గా ఉంచుకోవాలని, శరీరం ఫిట్నెస్ గా ఉంటే ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఉదయం అరగంటసేపు మన శరీరాన్ని యోగ వైపు మరలించాలన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకోసం, ప్రజలందరి కోసం తమ ప్రాణాలు త్యాగాలు చేయడానికి సంసిద్ధంగా నగరపాలక సంస్థ అధికారులు, పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు ఎల్లవేళలా ఉంటామన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి, అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగ గురువు వై.ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ యోజన) జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి

వైద్యులకు, మెడికల్ సిబ్బందికి జిల్లా వైద్య సేవపై పలు అంశాలపై సమీక్షించాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, మే 29::** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోపిఎంజెఎవై స్కీమ్ (ఆయుష్మాన్ భారత్ యోజన) జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి అని ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా అమలు యూనిట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ శ్రీదేవి, జిల్లా వైద్య శాఖ అధికారి ఫిరోజ్ బేగం, హిందూపురం ఆసుపత్రి డి సి హెచ్ ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాఖ అధికారి ఆధ్వర్యంలో వారం వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి జిల్లా వైద్య సేవపై పలు అంశాలపై సమీక్షించాలి కోవాలని అటువంటి నివేదికలు నాకు అందజేయాలని ఆదేశించారు. ఈ పథకం వలన కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం, వారి ఆరోగ్య ప్రయోజనాలు మరియు వైద్య సంరక్షణను నిర్ధారించడం ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తోంది. ఇది మరింత ఉత్పాదక శ్రామిక శక్తికి, 'విక్షిత్ భారత్' దిశగా పనిచేయడానికి దారితీస్తుంది. హిందూపూర్ పట్టణంలో బాలాజీ ఆసుపత్రి, స్పందన ఆస్పత్రి, రాఘవేంద్ర, తేజ ఆసుపత్రుల పీఎంజేవై సేవలపై, సమీక్షించారు, కదిరి ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్య సేవలపై ఆరా తీశారు.

# యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ పై ప్రత్యేక దృష్టి

- : ఇంటింటి సర్వే ముమ్మరంగా చేపట్టాలి
- : వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, మే 29 :** యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికాలను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి యోగాంధ్రపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయుష్ నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ సెక్రటరీలు, అడ్మిన్ సెక్రటరీలు, ఉపాధి హామీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు దఫాలుగా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపడుతున్న యోగాంధ్ర క్యాంపెయిన్ లో రిజిస్ట్రేషన్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. యోగాంధ్ర ఇంటింటి సర్వే చేయడం, ప్రజలు అందరూ యోగా చేసేలా అవగాహన కల్పించడం చేయాలన్నారు. జిల్లాలో 24 లక్షల మంది ప్రజలు ఉండగా, ఇప్పటివరకు 6 లక్షల వరకు ఇంటింటి సర్వే చేయడం జరిగిందని, అయితే యోగా రిజిస్ట్రేషన్స్ తక్కువ ఉన్నాయని, మరిన్ని చేపట్టాలన్నారు. యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలన్నారు. యోగాంధ్ర సర్వేని కొనసాగించాలని, ఇంటింటి సర్వే ముమ్మరంగా చేపట్టాలని, ఇంటింటి సర్వేలోనే ఎక్కువ రిజిస్ట్రేషన్స్ చేపట్టాలన్నారు. అధికారులు కష్టపడి పని చేయాలన్నారు. మండల వారీగా వారికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. జూన్ 21వ తేదీన యోగాడేని సచివాలయంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. శుక్రవారం గ్రామస్థాయిలో ట్రైలర్లకు శిక్షణ నిర్వహించాలన్నారు. యోగా ట్రైనర్స్ రిజిస్ట్రేషన్స్, వెరిఫికేషన్ కూడా చేపట్టాలన్నారు. ఉపాధి కూలీలను కూడా రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల జిల్లా, మండల, క్షేత్రస్థాయి అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని, యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లాని ముందంజలో నిలపాలని ఆదేశించారు.

– ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, జివిఎస్డబ్ల్యుఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, హెూమియో డాక్టర్ లాల్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అహుడ ల్యాండ్ బ్యాంక్ కోసం స్థలాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




**అంకుశం న్యూస్ అనంతపురం, మే 29 :** అహుడ ల్యాండ్ బ్యాంక్ కోసం స్థలాలను జాయింట్ కలెక్టర్ మరియు అహుడ వైస్ ఛైర్పర్సన్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలించారు. గురువారం అనంతపురం నగరంలోని కొవ్వూరు నగర్ లో కోఆపరేటివ్ సొసైటి వారి స్థలం, కోర్టు రోడ్ లో ఉన్న గవర్నమెంట్ ఐటిఐ స్థలం మరియు గుత్తి రోడ్డులో తడకలేరు బ్రిడ్జిని ఆనుకొని ఉన్న 7 ఎకరాల స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించి అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా అహుడ ప్రతిపాదించిన అధునాతన స్విమ్మింగ్ పూల్ కోసం రాజీవ్ చిల్డ్రన్ పార్కును అనుకుని ఉన్న స్థలమును మరియు కోర్టు రోడ్డు మొదటిలోని ఎన్హెచ్-42 బ్రిడ్జ్ కింద ఖాళీ స్థలంలో అహుడ ప్రతిపాదించిన అధునాతన మహిళా టాయిలెట్ కాంప్లెక్స్ స్థలాన్ని జాయింట్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అఖిల గాండ్ల తెలికుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

జిల్లా అధ్యక్షులు పెరవలి రాము




**అంకుశం న్యూస్ అనంతపురం మే 29:** అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం , ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేశారుఅనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు పెరవలి రాము అధ్యక్షతనగురువారం నాడు అనంతపురం పట్టణంలో బాలాజీ కల్యాణమండపం నందు ప్రతిభ పురస్కారాలు కార్యక్రమం

**:బాలాజీ కల్యాణమండపం శ్రీనివాస్ నగర్ అనంతపురం** 10గంటలకు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో 28టెన్త్ మరియు 13 ఇంటర్ ప్రతిభ కనబరిచినవిద్యార్థిని విద్యార్థులకు ' ప్రతిభ పురస్కారాలు మెమొంటో ప్రశంస పత్రం కాలేజ్ బ్యాగులిచిత్రచేడు విశాలాక్షి మరియు ఫ్యామిలీ మెంబర్స్ అందజేయడమైనది మరియులిలాంగ్ నోట్ బుక్స్ సెట్స్ జిల్లా సంఘం తరపున ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి వచ్చిన కుల బంధువులకు విద్యార్థిని విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించిన మమత హెూటల్ టంగుటూరిరఘురాం గారు. ఈ కార్యక్రమంలో టీచర్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహులు గారు సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బసెట్టి గంగప్ప గారు మన కులస్తులైన మార్వాడీలు జిల్లా సంఘం కమిటీ జిల్లా సంఘం మెంబర్లు **సర్పంచులు ఎంపీటీసీలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు** గాండ్ల కుల బంధువులందరూ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేసినారు

## విశ్వ హిందూ పరిషత్ జాతీయ సంయుక్త కార్యదర్శి ని కలిసిన ధర్మవరం బృందం



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 29:** అనంతపురం జిల్లా వడియం పేట గ్రామం వద్ద కేశవరెడ్డి కాన్సెప్ట్ స్కూల్ లో విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంతం ఆధ్వర్యంలో బజరంగ్ దళ్ శిక్షణ వర్గ జరుగుచున్నది. వర్గ సందర్శనార్థం విశ్వహిందూ పరిషత్ జాతీయ సంయుక్త కార్యదర్శి శ్రీ కోటేశ్వర శర్మ గారు విచ్చేశారు. వీరు అయోధ్య రామలయ ట్రస్ట్ సభ్యులు వీరిని విభాగ్ కార్యదర్శి పులిచెర్ల వేణు గోపాల్ మరియు RSS ఉపాధ్యాయ ప్రముఖ్ అన్నం అరవింద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వర్గ మొదటి కాలాంశంలో వర్గలో పాల్గొన్న యువకులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక యువకులు కలిగిన దేశం భారతదేశం. నేటి భారతీయ యువకులు దైవభక్తి తో పాటు దేశభక్తి కలిగి ఉండాలని దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని, పర్యావరణ పరిరక్షణ తో పాటు వ్యక్తిత్వ వికాసం సద్గుణాలు అలవర్చుకోవాలని శౌర్య పరాక్రమాలు కలిగి ఉండాలని పెద్దలయందు గౌరవభావం కలిగి ఉండాలని చెప్పడం జరిగింది.

## పరిటాల సునీత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 29:** రాప్తాడు ఎమ్మెల్యే శ్రీ పరిటాల సునీత జన్మదినం సందర్భంగా సత్యసాయి జిల్లా తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ ధర్మవరం తిరుమలేష్ కడపలో జరిగిన మహానాడు సదస్సు లో జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది



# విత్తనాలు, ఎరువులను సిద్ధంగా ఉంచాలి






- : రైతు సేవ కేంద్రాల్లో పేమెంట్ ని 100 శాతం క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకోవాలి
- : ఆకస్మిక తనిఖీలు ఉంటాయి.. అధికారులు జాగ్రత్తగా పని చేయాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అంకుశం న్యూస్ అనంతపురం, మే 29 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో వచ్చేఖరీఫ్ - 2025 సీజన్ కోసం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సిద్ధంగా పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం బుక్కరాయసముద్రం మండలంలోని దెయ్యాలకుంటపల్లి, వెంకటాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖరీఫ్ సన్నద్ధతపై జిల్లా, డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, ఏపీ సీడ్స్, మార్క్ఫెడ్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ కోసం అవసరమైన విత్తనాల కేటాయింపును మండలాల వారీగా చేపట్టాలన్నారు. ఆయా మండలాలకు సరిపడే విత్తనం అందుబాటులో ఉంచాలని, తక్కువ విత్తనం వస్తే మా దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాకు 50,592 క్వింటాళ్ల వేరుసెనగను కేటాయించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సక్రమంగా పంపిణీ జరగాలన్నారు. ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఎరువులను పంపిణీ చేయాలని, పంపిణీ అయ్యాక తక్కువ వస్తే మరో దఫా అడగాలని అధికారులను ఆదేశించారు. ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. రైతు సేవ కేంద్రాల్లో పేమెంట్ ని 100 శాతం క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మార్క్ఫెడ్ డిఎంని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు చెల్లిస్తే ఎలాంటి దుర్వినియోగం జరగదన్నారు. విత్తన శుద్ధిని వేగవంతం చేయాలని, విత్తన శుద్ధి కేంద్రాలపై సూపర్ విజన్ పెట్టాలని ఆదేశించారు. విత్తన పంపిణీపై రోజు మానిటర్ చేయాలన్నారు. అన్నిచోట్ల విత్తనాలను సిద్ధంగా ఉంచేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలన్నారు.
- ప్రభుత్వ ఆదేశాలను అధికారులు సక్రమంగా అమలు చేయాలన్నారు. తాను ఎవరికీ తెలియకుండా గ్రౌండ్ రియాలిటీ కోసం తనిఖీలకు వస్తున్నామని, ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, అధికారులు జాగ్రత్తగా పని చేయాలన్నారు
- ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపీ సీడ్స్ డిఎం సుబ్బయ్య, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కడపలో జరిగిన మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది





ఉదయం దేవుని గడప, ఒంటిమిట్ట క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు
మధ్యాహ్నం జరిగిన బహిరంగసభలో పాల్గొన్న సునీత, శ్రీరామ్
చంద్రబాబు, లోకేష్ ప్రసంగాలు.. కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచాయన్న సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం మే 29:**కడపలో జరిగిన మహానాడు.. రాజకీయ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. మహానాడులో భాగంగా చివరి రోజు జరిగిన బహిరంగసభలో వారు పాల్గొన్నారు. ముందుగా గురువారం రోజు.. ప్రాచీన హిందూ దేవాలయమైన ఒంటిమిట్ట కోదండ రామాలయ క్షేత్రాన్ని ఎమ్మెల్యే సునీత మాజీ మంత్రి, తన స్నేహితురాలైన పీతల సుజాతతో కలిసి సందర్శించుకున్నారు. ఏకశిలలో మూలమూర్తులుగా కొలువైవున్న కోదండరాముడు, సీతాదేవి, లక్ష్మణస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత దేవుని గడపలో కొలువైవున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కూడా దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు, పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని గడప" అంటే "వేంకటేశ్వర స్వామి ప్రవేశ ద్వారం". కడప అనే పేరు గడప అనే పదం నుండి వచ్చిందని అర్చకులు వివరించారు. విజయనగర నిర్మాణ శైలికి ఉదాహరణగా నిలుస్తున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయాన్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం జరిగిన బహిరంగసభలో ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి శ్రీరామ్ పాల్గొన్నారు. పార్టీ ఆవిర్భావం తర్వాత కడపలో మహానాడు జరగడం ఇదే తొలి సారి.. కచ్చితంగా ఇది చరిత్రలో నిలిచిపోయేలా జరిగిందన్నారు. దీనికి కారణం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఈ మహానాడులో ఇది నా తెలుగు కుటుంబం పేరుతో ఆరు శాసనాలను తీసుకొచ్చారని.. రాష్ట్ర భవిష్యత్ కు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రసంగాలు కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచాయని సునీత, శ్రీరామ్ అన్నారు...

# ఆర్డిటి మీద కక్ష కట్టిన కూటమి ప్రభుత్వం

- సేవ్ ఆర్డిటి - సేవ్ అనంతపూర్ దీక్ష చేపట్టిన మాజీ ఎంపీ తలారి రంగయ్య
- ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ నిధులు నిలుపుదల ముమ్మాటికి కూటమి ప్రభుత్వ కక్షనే

**అంకుశం న్యూస్ అనంతపురం మే 29:** గత 55 సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో విశిష్ట సేవలు అందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ పై కేంద్ర ప్రభుత్వం కక్ష కట్టి వేధిస్తున్నదని అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారుఅనంతపురం జిల్లా కేంద్రంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య వారి కార్యాలయం నందు ఆర్డిటి సంస్థ పరిరక్షణకై సేవ్ ఆర్డిటి-సేవ్ అనంతపురం దీక్షని చేస్తున్న మాజి ఎంపీ తలారి రంగయ్యకు వైస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ తో కలసి నాయకులు మద్దతు తెలిపారు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఎనలేని సేవ చేశారని దళిత,గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని అంతేగాక ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పేదల కోసం కార్పొరేట్ ఆసుపత్రులలో దక్కని వైద్యం కూడా ఈరోజు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఇంతకాలం అందించారని పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల కోసం కార్పొరేట్ కాలేజీలలో విద్యాభ్యాసం కోసం కోట్లాది రూపాయల ఖర్చు చేసి వేలాది మంది విద్యార్థులను విద్యార్థినీలను ఆర్డిటి సంస్థ ముందుకు వచ్చి చదివించిందని అలాంటి ఆర్డిటి సంస్థకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎఫ్ సి ఆర్ ఏ నిలుపుదల చేయడంతో కొన్ని సంవత్సరాలుగా పేదలకు సంజీవినిలా ఉన్న ఆర్ డి టి సంస్థ సేవలు నిలుపుదల కావడంతో ఎంతోమంది పేదలు, విద్యార్థులు నష్టపోతారని ఇప్పుడు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల పరిస్థితి కూడా అగమ్య గోచరంగా ఉన్నదని విద్యార్థి నాయకులు కూటమి ప్రభుత్వంపై వాపోయారు తలారి రంగయ్య గారు మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితులు ఉండకూడదనే ఉద్దేశంతో జూన్ 4 నుంచి 16 రోజులపాటు నిర్విరామంగా ఆర్డిటి ప్రారంభమైన చోటు గోంచి తాండ నుంచి కళ్యాణదుర్గం నియోజకవర్గం అన్ని మండల కేంద్రాలలో పాదయాత్ర మొదలు పెట్టనున్నారని ఇది పార్టీలకతీతంగా అందరి కోసం చేస్తున్న పాదయాత్రయని ఈ పాదయాత్రలో మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, ఉద్యమకారులు,విద్యార్థి, యువజన నాయకులు అందరూ తరలిరావాలని ఆర్డిటికి నిధులను ఆపిన ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వంకి బుద్ధి



వచ్చేలా ఈ ఉద్యమం సాగాలని కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి అనంతపురంకి జీవనాడిలా ఉన్నటువంటి ఆర్డిటికీ ఇవ్వాల్సిన అనుమతులు ఇచ్చేవరకు ఉద్యమాల బాట తప్పదని తలారి రంగయ్య గారు తెలియజేసారు కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి కార్యదర్శులు అశోక్,గంగ శివుడు యాదవ్ నగర కార్యదర్శులు ఫయాజ్,రఫీ రాహుల్ రెడ్డి, కార్తీక్, మహమ్మద్ భాష ఇంటలెక్చువల్ విభాగపు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శంకరయ్య, రాష్ట్ర కార్యదర్శి తనీషా జడ్పీటీసీ గుగ్గిళ్ళ నాగరాజు దాసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఇదీ నారా వారి అభివృద్ధి చరిత్ర..

జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత

**అంకుశం ప్రతినిధికడప : మే 29:** రాష్ట్రంలో పది నెలల కాలంలో ఎన్నడూ లేనంత అభివృద్ధిని సీఎం చంద్రబాబునాయుడు చేపట్టారని, ఇదీ నారా వారి అభివృద్ధి చరిత్ర అని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. కడపలో మహానాడులో గురువారం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి సవిత మాట్లాడారు. ఫ్యాక్షనిజంతో అట్టుడికిపోతున్న కడపలో అభివృద్ధి చేపట్టారని, రాయలసీమను సస్యశ్యామల చేశారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తూ, ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హామీ మేరకు పెన్షన్లు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కేవలం పది నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నడూ జరగలేనంత అభివృద్ధిని సీఎం చంద్రబాబు చేసి చూపించారని, నారా వారి చరిత్ర సత్తా మరోసారి ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఎన్నికల్లో ఇవ్వని హామీలను సైతం సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. జగన్ వి పిచ్చి కూతలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ రెడ్డి పిచ్చి కూతలు కూస్తున్నారని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మండిపడ్డారు. రాష్ట్రంలో వైసీపీని మూసిసే సమయం వచ్చిందని, చివరికి కడపలో కూడా తన పని అయిపోయిందనే విషయం జగన్ రెడ్డికి అర్థమైందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కనిపించడం లేదా జగన్ రెడ్డీ..? అని మంత్రి సవిత నిలదీశారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం




**అంకుశం న్యూస్ తిరుపతి మే 29:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాలు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం 6.45 గంటలకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీ గోవిందరాజస్వామివారి సన్నిధితో పాటు ఆలయ ప్రాంగణం లోని ఇతర ఆలయాల గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేశారు . అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీ గడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో ముని కృష్ణారెడ్డి, ప్రధాన అర్చకులు ఏ పీ శ్రీనివాస దీక్షితులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహణ..

ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి.



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 29:** పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ/పీజీ కళాశాలలో ఈ నెల 31 వ తేదీన ఉదయం 9 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అమెజాన్ వేర్వొస్ మేనేజ్మెంట్, ఆల్ డిజి కంపెనీలు జాబ్ మేళాకు సహకరిస్తున్నాయని తెలిపారు. 2023, 2024, 2025 సంవత్సరములలో ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అన్ని డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవకాశం కలదని తెలిపారు. బయోడేటా తో కళాశాలలో సంప్రదించారని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.


## టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఏకగ్రీవ ఎన్నికపట్ల హర్షం!



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 29:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు మరోసారి ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పట్ల ధర్మవరం తెలుగుదేశం పార్టీ నాయకులు కమతం కాట మయ్య, పరిసే సుధాకర్, శ్రీ శైలం పురుషోత్తం గౌడ్, అంబటి సనత్, ఎన్. ఫణి కుమార్ తదితరులు గురువారం సాయంత్రం హర్షం ప్రకటించారు వర్ల రామయ్య ఈ విషయాన్ని మహానాడు వేదికగా ప్రకటించారు. చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. కాగా తొలిసారి 1995లో చంద్రబాబు పార్టీ పగ్గాలు అందుకున్నారు. 30 ఏళ్లుగా ఆయనే అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రెండేళ్లకోసారి అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది.

## మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి మరో మూడు నెలలపాటు పొడిగింపు

: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, మే 29 :** జిల్లా లోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలపాటు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు సమాచార మరియు పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ నుంచి నేడు జిల్లాకు సమాచారం అందిందన్నారు. ఈ నిర్ణయం మేరకు అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని జూన్ 01,2025 నుండి ఆగస్టు 31,2025 వరకు (లేదా) కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గాని ఏది ముందు జరిగితే అప్పటివరకు కార్డుల కాలపరిమితిని పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పై ప్రకటనలో పేర్కొన్నారు.

